# ఇతర పాఠ్య విభాగాలతో సైన్స్‌కు ఉన్న సంబంధం

1. ఏదైనా ఓ విషయంలోని సమస్యను వేరొక విషయం సహాయంతో పరిష్కరించడమే సహసంబంధం అన్నది?

జ. బ్రాడ్‌వర్డ్

2. సహజ పరిస్థితుల్లో ఓ సంఘటనతో ఇతర బోధనా విషయాలను సమన్వయ పరుస్తూ బోధించడం?

జ. సహజ సిద్ధం

3. క్షేత్రపర్యటనకు సముద్రం వద్దకు వెళ్లినప్పుడు అక్కడ సముద్ర ఆవరణ గురించి చెప్పడం?

జ. సహజసిద్ధం

4. ఓ సంఘటనను ఇతర సంఘటనాలతో సమన్వయ పరుస్తూ చెప్పడం?

జ. కృత్రిమ సహ సంబంధం

5. గోడలకు సున్నం వేయడం, దీని ద్వారా గణితం, రసాయన శాస్త్ర, చరిత్రల గురించి తెల్పడం?

జ. వ్యవస్థీకృత సహసంబంధం

6. సకల శాస్త్రాలకూ మాతృమూర్తి?

జ. తత్వ శాస్త్రం

7. జీవశాస్త్రంలోని మొక్కల్లో, జంతువుల్లో ఒకే విధమైన కేంద్రకపదార్థం, DNA జన్యు నిర్మాణం, క్రోమోజోమ్స్ వంటి సంఘటనాల మధ్య సంబంధం?

జ. అంతర సంబంధం

8. జీవశాస్త్రం అనేక ఇతర శాస్త్రాలతో కలిగి ఉన్న సంబంధం?

జ. బాహ్య సంబంధం

9. మానవుడు పరిసరాల్లో గమనించిన మొదటి శాస్త్రం?

జ. గణితం

10. శాస్త్రజ్ఞులు పరిశోధనలు, పరిశీలనలను వివరించడానికి అవసరమైన శాస్త్రం?

జ. భాషా శాస్త్రం

11. విద్యార్థులు దృగ్విషయాలు, వివిధ సంఘటనలు ఆసక్తి కల్గించే విధంగా వివరించడానికి అవసరమైన శాస్త్రం ?

జ. భాషా శాస్త్రం

12. విజ్ఞాన శాస్త్రంలో పారిభాషిక పదకోశం, మ్యాగజీన్‌లు రాయడానికి అవసరమైంది?

జ. భాషా శాస్త్రం

13. విజ్ఞాన శాస్త్రంలో ప్రకృతి చరిత్ర గురించి, ప్రఖ్యాత శాస్త్రవేత్తల జీవిత చరిత్ర గురించి గ్రంధాలు రాయడానికి తోడ్పడిన శాస్త్రం?

జ. భాషా శాస్త్రం

14. శాస్త్ర ఉపాధ్యాయుడు విద్యార్థుల్లో పరిశీలన, నమోదు చేయడం, రికార్డు చేసినవి రిపోర్టు చేయడం వంటివి అభివృద్ధి చేయడానికి ఏ నైపుణ్యాన్ని విద్యార్థుల్లో పెంపొందించాలి?

జ. భాషా నైపుణ్యం

15. జీవ శాస్త్ర విషయాలను వ్యక్తీకరించడానికి అవసరమైంది?

జ. భాష

16. విజ్ఞాన శాస్త్రంలో శాస్త్రవేత్తలు చేసిన కృషిని అధ్యయనం చేయడానికి ఉపయోగపడేది?

జ. శాస్త్రవేత్తల చరిత్ర

17. విజ్ఞాన శాస్త్రంలో వివిధ కాలాల్లో జరిగే అన్వేషణల ప్రాముఖ్యతను తద్వారా సాంఘిక ఆర్థిక, రాజకీయ రంగాల్లో కలిగిన మార్పులను తెలుసుకోవడానికి అవసరమైన శాస్త్రం ?

జ. చరిత్ర

18. ఓ విద్యార్థికి కాంతికి ఉన్న స్వభావం పూర్తిగా అర్థం చేసుకోవాలంటే అతనికి ఏ విషయంపై అవగాహన ఉండాలి?

జ. కాంతి దానికి సంబంధించిన చరిత్ర

19. ఆర్కిమెడిస్ సూత్రాన్ని విద్యార్థులకు సులభంగా అర్థం కావడానికి, ఎక్కువ కాలం గుర్తుండడానికి ఉపాధ్యాయునికి బోధనలో సహకరించే శాస్త్రం?

జ. చరిత్ర

20. భూమి, చంద్రుల చరిత్రను, మానవుని చరిత్రను గురించి బోధించడానికి ఉపయోగపడే శాస్త్రం?

జ. చరిత్ర

21. విజ్ఞాన శాస్త్రంలో వాతావరణం, కాలగతిలో జరిగిన మార్పులు, జీవుల, వస్తువుల అభివృద్ధి మొదలైన విషయాలను ఓ వరస క్రమంలో అమర్చితే ఏర్పడే శాస్త్రం?

జ. చరిత్ర

22. రాళ్లు, ఖనిజాలు, ఇసుక, నేలలకు సంబంధించిన అంశాలు నేర్చుకోవడంలో ఏ శాస్త్రాల పరిజ్ఞానం అవసరం?

జ. విజ్ఞాన శాస్త్రం-భౌగోళిక శాస్త్రం

23. బారోమీటర్‌నుపయోగించి వాతావరణ పీడనం కనుక్కోవడంలో ఏ శాస్త్రాల సంబంధం ఉంది?

జ. విజ్ఞాన శాస్త్రం-భౌగోళిక శాస్త్రం

24. ప్రాథమిక స్థాయిలో పరిసరాల విజ్ఞానం ఏ రెండు శాస్త్రాల కలయికతో బోధిస్తున్నారు?

జ. విజ్ఞాన శాస్త్రం(సైన్స్)- సాంఘీక శాస్త్రం

25. హైగ్రోమీటర్, థర్మామీటర్ లాంటి పరికరాల ఉపయోగం తెలుసుకోవాలంటే ఏ రెండు శాస్త్రాలపై అవగాహన ఉండాలి?

జ. విజ్ఞానశాస్త్రం, భౌగోళిక శాస్త్రం

26. జనాభా విస్తరణ, కలుపు మొక్కలు, పరాన్న జీవుల అవగాహనకు తోడ్పడే శాస్త్రాలు?

జ. జీవశాస్త్రం, భౌగోళిక శాస్త్రం

27. భూకంపాల గురించి అధ్యయనం చేయడానికి ఏ శాస్త్రవేత్తల సహకారం అవసరం?

జ. భౌతిక శాస్త్రవేత్త, భౌగోళిక శాస్త్రవేత్త

28. ఖనిజాలు లభించే ప్రదేశాలు కనుక్కోవడం, వాటిని వెలికి తీసే పద్ధతులను వివరించడానికి ఏ శాస్త్ర అవగాహన ఉండాలి?

జ. భౌగోళిక శాస్త్రం

29. విజ్ఞాన శాస్త్రంలోని నియమాలు, సూత్రాలు, సమీకరణాలు సాధించడానికి ఉపయోగపడే శాస్త్రం?

జ. గణిత శాస్త్రం

30. యాంత్రిక శాస్త్రం, కాంతి లాంటి అంశాలని అధ్యయనం చేసేటప్పుడు ఏ రెండు శాస్త్రాల సహకారం అవసరమౌతుంది?

జ. విజ్ఞాన శాస్త్రం, గణిత శాస్త్రం

31. చిత్రకారుడు లేదా శిల్పి వెనుక రసాయన శాస్త్రవేత్త, అతని వెనుక భౌతిక శాస్త్రవేత్త, అతని వెనుక గణిత శాస్త్రవేత్త ఉన్నారు అని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసినవారు?

జ. వైట్

32. నేలలు, నేల బొగ్గు అనే విషయాల గురించి విద్యార్థులకు, ఉపాధ్యాయుడు బోధిస్తున్నపుడు భౌగోళిక శాస్త్రంతోపాటు బోధించాల్సిన మరో శాస్త్రం?

జ. రసాయన శాస్త్రం

33. ఉపాధ్యాయుడు కార్బన్‌డై ఆక్సైడ్ వాయువుని తయారుచేసే ప్రయోగంలో ఉపయోగించే సుద్ద ($CaCO_3$) గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడానికి విజ్ఞాన శాస్త్రంతోపాటు ఉపయోగపడే మరో శాస్త్రం ?

జ. భౌగోళిక శాస్త్రం

34. వైద్యరంగంలోని వైద్య విధానాలతో ఏ శాస్త్ర ప్రభావం వల్ల సంచలన మార్పులు కలిగాయి?

జ. భౌతిక శాస్త్రం

35. తవ్వకాల్లో లభించే పురాతన వస్తువుల కాలాల నిర్ధారణలో ఉపయోగించే కార్బన్ డేటింగ్ ($C_{14}$) పరీక్ష చేసేటప్పుడు ఏ రెండు శాస్త్రాల మధ్య సంబంధాన్ని వివరించాలి?

జ. రసాయన శాస్త్రం, చరిత్ర

36. జ్ఞానేంద్రియమైన కన్ను నిర్మాణం, అది పనిచేసే విధానం అర్థం చేసుకోవడానికి విద్యార్థికి ఏ రెండు శాస్త్రాల అవగాహన ఉండాలి?

జ. జీవశాస్త్రం – భౌతికశాస్త్రం

37. ఉపాధ్యాయుడు శ్వాసక్రియ అనే పాఠ్యాంశాన్ని బోధించేటప్పుడు శ్వాసక్రియలో ఉష్ణం విడుదలవుతుందనే అంశాన్ని విద్యార్థులకు అర్థం కావడానికి జీవశాస్త్రంతో పాటు బోధించాల్సిన మరో శాస్త్రం ?

జ. భౌతిక శాస్త్రం

38. వైద్య శాస్త్రంలో ఉపయోగించే మందులు, అవి పనిచేసే విధానం అర్థం అయ్యేందుకు జీవశాస్త్రంతోపాటు విద్యార్థులకు బోధించాల్సిన మరో శాస్త్రం ?

జ. రసాయన శాస్త్రం

39. పంటల అధిక దిగుబడికి అవసరమయ్యే కృత్రిమ ఎరువుల తయారీకి ఏ రెండు శాస్త్రాల మధ్య అవగాహన అవసరం?

జ. జీవశాస్త్రం, రసాయన శాస్త్రం

40. విజ్ఞాన శాస్త్రంలో జంతువుల/మొక్కల పెరుగుదల, ఎత్తు, బరువు వివరించడానికి ఉపాధ్యాయునికి ఏ శాస్త్ర పరిజ్ఞానం ఉండాలి?

జ. గణితం

SAKSHI